పురం రూపురేఖలు మార్చి చూపిస్తాం

- మాపై నమ్మకం పెట్టండి
- అన్నిశాఖలను గాడిలో పెట్టి దగ్గరుండి పనిచేయిస్తా
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి


మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు నవీన్‌నిశ్చల్, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ , దీపిక


కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

హిందూపురం: 'హిందూపురం నియోజకవర్గ ప్రజలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో పాటు తనపై నమ్మకం పెట్టండి. ఇక్కడి అభివృద్ధి పూచీ నాదీ' అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక జేసీఎస్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్‌సీపీ గ్రామ వార్డు బూత్‌కమిటీ నాయకుల సమావేశం వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ అధ్యక్షతన జరిగింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ఏది చెబితే అది కచ్చితంగా చేస్తాడని, గతంలో చెప్పినవన్నీ చేశాడు. ఇప్పుడూ ఏది చెబుతున్నారో అది చేసిచూపుతాడన్నారు. ప్రజల్లో జగన్ పట్ల నమ్మకం, భరోసా ఉన్నాయన్నారు. ఆదిశగా నాయకులు, కార్యకర్తలందరూ ప్రజలకు వివరించి చిత్తశుద్ధితో కష్టపడి పనిచేయాలని, ఈసారి గెలుపు మనదేఅన్నారు. 14 రోజులు కష్టపడితే 40 ఏళ్ల కల నెరవేరుతుందన్నారు. ఎమ్మెల్యేగా దీపిక, ఎంపీగా శాంతమ్మలను గెలిపించాలని హిందూపురంలో అన్ని అభివృద్ధి పనులను తాను దగ్గరుండి చేసిచూపిస్తానన్నారు. పురం రూపురేఖలను సమూలంగా మార్చిచూపిస్తామన్నారు. పట్టణ, మండల నాయకులందరూ ఏకతాటి పైకి వచ్చి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చి ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు అడిగే ధైర్యాన్ని ఇచ్చారన్నారు. చంద్రబాబు 2014 ఎన్నికలకు ముందు దాదాపు 600 హామిలిచ్చి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాలనూ మోసం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ మాయమాటలు చెబుతున్నారని, వాటిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బాబుతో పాటు లోకేష్, దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఈ నలుగురు ప్రజలకు ఏం చేస్తారో చెప్పడం లేదని, కేవలం సీఎం జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు.

కలిసికట్టుగా పనిచేయండి

వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలందరూ కలసికట్టుగా పనిచేస్తే హిందూపురం నియోజకవర్గంలో గెలుపు నెల్లేరు మీద నడకే అవుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్.దీపిక, ఎంపీ అభ్యర్థి బి.శాంతమ్మ అన్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలన్నారు. ఒక్కసారి వైఎస్సార్‌సీపీ అవకాశం ఇస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు.

ప్రతిపక్షాన్ని పాతాళంలోకి తొక్కేద్దాం

ఒకసారి అందరూ ఒకేతాటిపై నిలిచి బలంగా తొక్కితే ప్రతిపక్ష పార్టీ పాతాళంలోకి వెళ్తుందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ అన్నారు. కుటుంబంలో కొన్ని బేధాభిప్రాయాలు సహజమేనని, అయితే ఈ 15 రోజులు మన పార్టీలోని బేధాభిప్రాయాలు ముటకట్టి చెరువులో పడేయాలన్నారు. ముఖ్యమంత్రి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు హిందూపురం నియోజకవర్గంలో ఇరువురు అక్కచెల్లెమ్మలను నిలిపి ప్రయోగం చేశారని, ఆ ప్రయోగం సఫలీకృతం అయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఏనాడూ వైఎస్సార్‌సీపీ జెండా మోయకపోయినా మహమ్మద్ ఇక్బాల్‌ను ఇక్కడ నిలిపితే సీఎం జగన్ మాటకు కట్టుబడి పనిచేశామన్నారు. ఎన్నో అవకాశాలు ఆయనకు ఇస్తే ఇప్పుడు తిన్నింటి వాసాలు లెక్కపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, వేణురెడ్డి, చౌళూరు మధుమతిరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి, మున్సిపల్‌వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, పార్టీ మండల కన్వీనర్లు రాము, నారాయణస్వామి పాల్గొన్నారు.


మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన ఎరుకల సంఘం నాయకులు, కుటుంబాలు


కౌన్సిలర్ జయరాములు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న చేనేతలు


కౌన్సిలర్ నాగభూషణంరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న చేనేత కుటుంబాలు

వైఎస్సార్‌సీపీలో చేరిక

హిందూపురం: టీడీపీతో పాటు వివిధ పార్టీల నాయకులు వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి టీఎస్. దీపిక, నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి... మంత్రి పెద్దారెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మంత్రి పెద్దిరెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఎరుకల శంకరయ్య ఆధ్వర్యంలో సుమారు 300 మంది, ముద్దిరెడ్డిపల్లి 35 వార్డు కౌన్సిలర్ మద్దన జయరాములు ఆధ్వర్యంలో 100 కుటుంబాలు, ముద్దిరెడ్డిపల్లి వార్డు మాజీ కౌన్సిలర్ నాగభూషణరెడ్డి, లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో 70 కుటుంబాలు, ఆర్టీసీ ఏ1 యూనియన్ అధ్యక్షుడు జబీవుల్లా ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన నాయకులు ఇలా పలు ప్రాంతాల్లో సుమారు 500 మందికి పైగా కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు.

వైఎస్సార్‌సీపీతోనే బోయలకు సముచిత స్థానం


మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

హిందూపురం: వైఎస్సార్‌సీపీతోనే బోయలకు సముచిత న్యాయం జరిగిందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో వాల్మీకిల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. సమావేశంలో మంత్రితో పాటు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు నవీన్‌నిశ్చల్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ, అసెంబ్లీ అభ్యర్థి టీఎస్.దీపిక, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ బీసీలను గుండెల్లో పెట్టుకుని చూసుకునేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనన్నారు. బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ ఎన్నికల సమయంలో వాడుకుని వదలేసే నైజం చంద్రబాబుది అన్నారు. హిందూపురం పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూలేని విధంగా వాల్మీకులకు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీగా మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్‌గా బోయ గిరిజమ్మ, హిందూపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఇంద్రజలకు అవకాశం ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. అలాగే బోయ శాంతమ్మకు ఎంపీ అభ్యర్థిగా, టీఎస్.దీపికకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారన్నారు. ఈసారి ఎన్నికల్లో బీసీ వర్గానికి చెందిన మహిళలను అత్యధిక మెజారిటీ గెలిపించే బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు వలివేటి రాజారెడ్డి, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, చౌళూరు మధుమతిరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి తదితరులు.

క్లుప్తంగా

ఘనంగా సీతారాముల కల్యాణం



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

పావగడ: తాలూకాలోని బీకే హళ్లి గ్రామంలో సీతారాముల కల్యాణం శనివారం వైభవంగా జరిగింది. శ్రీరామనవమిని ఉత్సవాలను పురస్కరించుకొని చివరి రోజున కల్యాణోత్సవం జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి సీతారాములకు మొక్కులు చెల్లించుకున్నారు.

మంత్రి పెద్దిరెడ్డికి ఘన స్వాగతం

చిలమత్తూరు: మండల సరిహద్దులోని బాగేపల్లి టోల్‌గేట్ వద్ద మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారెడ్డి, ఎంపీటీసీ జగన్మోహన్‌రెడ్డి తదితరులు ఆయనకు స్వాగతం పలికారు.

మహాలక్ష్మీదేవికి జ్యోతుల ఉత్సవం


శాంతి స్వరూపిణి అలంకరణలో కొల్హాపురి మహాలక్ష్మీదేవి

రొళ్ల: రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మీదేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వైభవంగా శనివారం సాయంత్రం అమ్మవారికి మహిళలు జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్హాపురి మహాలక్ష్మీదేవి శాంతి స్వరూపిణి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. రత్నగిరి ఎస్సీ కాలనీ వాసులు వేళతాళాలతో ఊరేగింపుగా జ్యోతులను తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు.

భక్తిశ్రద్ధలతో మారెమ్మ ఉత్సవాలు


ప్రత్యేక అలంకరణలో శ్రీ గొర్లత్తి మారెమ్మ

గుడిబండ: మండల పరిధిలోని దేవరహట్టి గ్రామంలో వెలిసిన గొర్లత్తి మారెమ్మ ఉత్సవాలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆమ్మవారికి గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణులు హాజరై అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఫ్యాన్‌తో చల్లని పాలన

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- వందలాది కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక


మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

మడకశిరరూరల్: రాష్ట్రంలో చల్లని పాలన కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం సిద్దగిరి గ్రామంలో కదిరేపల్లి, మెళవాయి పంచాయతీల నుంచి వందలాది మంది టీడీపీని వీడి మంత్రి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. అశ్వత్తరెడ్డి, సన్నరంగప్ప,శిరాజ్, హరీష్, రాజ్‌గోపాల్, ఈరన్న, రంగధామప్ప, రంగనాథ్, గోవిందప్ప, ముద్దు కృష్ణ, శ్రీనివాసులతో పాటు వందలాది మందికి మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్, పార్టీ పరిశీలకులు అశోక్‌కుమార్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు, రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, వాగేష్, రంగేగౌడ్, రాష్ట్ర బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంతరాజు, జిల్లా ఏడీసీసీ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు ఆనందరంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, మడకశిర పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరించిన మంత్రి

మడకశిర: మడకశిర పర్యటనకు వచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం ఎన్నికల ప్రచార ప్రగతి పథం పోస్టర్లను ఆవిష్కరించారు. ఐటీ విభాగం సభ్యులు ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాలని కోరారు. అనంతరం మడకశిరలోని మారుతీనగర్‌లో శనివారం ఐటీ విభాగం సభ్యులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

మంత్రి ప్రత్యేక పూజలు

పట్టణంలోని మారుతీనగర్‌లో ఆంజనేయస్వామి ఆలయాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.

మాజీ మంత్రి నర్సేగౌడ్ నివాసానికి వెళ్లిన మంత్రి

పట్టణంలోని మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్ నివాసానికి మంత్రి పెద్దిరెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రికి కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగేగౌడ్, రొళ్ల మండల మాజీ కన్వీనర్ శివప్రసాద్ స్వాగతం పలికారు.

రూ. లక్ష విరాళం

మడకశిరరూరల్: మండలంలోని సీ కొడిగేపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ యువజన విభాగం సభ్యుడు సురేష్‌రెడ్డి శనివారం మడకశిర అసెంబ్లీ అభ్యర్థి ఈరలక్కప్పకు రూ.లక్ష విరాళాన్ని చెక్ రూపంలో అందించారు. ఆ చెక్‌ను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఈరలక్కప్పకు అందించారు. అలాగే ఈరలక్కప్పకు చందకచర్లకు చెందిన తిమ్మారెడ్డి కూడా రూ.50 వేల విరాళాన్ని ప్రకటించారు.

మంత్రికి వినతి

మడకశిరలో శనివారం జరిగిన వైఎస్సార్‌సీపీ విస్తత స్థాయి సమావేశంలో దళిత నాయకుడు బీహెచ్ రాయుడు ప్రసంగిస్తూ నియోజకవర్గంలోని దళితుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాజెక్ట్‌ను అమలు చేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కోరారు. తప్పకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో మాట్లాడి దళితులకు ప్రత్యేక ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

ఆనందరంగారెడ్డి ఇంటికి పెద్దిరెడ్డి

మడకశిరరూరల్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ గెలుపునకు సమిష్టిగా కృషి చేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. శనివారం మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్పకు సిద్దగిరి గ్రామంలో ఘన స్వాగతం పలికారు. ర్యాలీగా జిల్లా ఏడీసీసీ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు ఆనందరంగారెడ్డి ఇంటికి చేరుకుని ఆయనను కలిశారు. అనంతరం విందు భోజనం స్వీకరించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


గుడిబండ: ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

గుడిబండ: మండల పరిధిలోని కొంకల్లుకు చెందిన టీడీపీ కార్యకర్తలు దొరేష్, హరీష్, మంజునాథ్ శనివారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, సర్పంచ్ అశ్వత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: మండల కేంద్రం ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న టీడీపీ నాయకులు హనుమంతరాయప్ప, పరిశప్ప తదితరులు వారి అనుచరులతో కలిసి ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో శనివారం సాయంత్రం చేరారు. పార్టీలో చేరిన వారికి సర్పంచ్ రామలక్ష్మమ్మ తనయుడు వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ప్రసన్నకుమార్ కండువాను వేసి ఆహ్వానించారు.


రొళ్ల: టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన నాయకులు

మడకశిరరూరల్: మండల పరిధిలోని వైబీ హళ్లికి చెందిన నాగేంద్ర, రంగధామతో పాటు పలువురు టీడీపీ నుంచి శనివారం రాత్రి వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎస్ రవిశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు.


మడకశిర: టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరిన దృశ్యం

సంక్షిప్త సమాచారం

కర్ణాటక మద్యం స్వాధీనం

రొళ్ల: మండల పరిధిలోని పిల్లిగుండ్ల చెక్‌పోస్టు గుండా కర్ణాటక రాష్ట్రం మల్లేష్‌పుర చెందిన త్యాగరాజు అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యం ప్యాకెట్లు రత్నగిరికి తరలిస్తుండగా శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. అతని వద్ద నుంచి 12 మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

ఇల్లు దగ్ధం

అగళి: మండల పరిధిలోని హెచ్ డీ హళ్లి పంచాయతీలోని గాయత్రి కాలనీలో శనివారం రంగప్ప ఇల్లు దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. రంగప్ప భార్య కట్టెలపొయ్యితో వంట చేస్తుండగా ఉన్న ఫళంగా మంటలు చెలరేగి ఇల్లు దగ్ధమైందన్నారు. ఇంటిలో 40 బస్తాలు ఎర్రగడ్డలు, నాలుగు బస్తాలు బియ్యం, రాగులు, వంట సామగ్రి , మూడు బస్తాలు ఎరువులు కాలిబూడిదయ్యాయని బాధితుడు రంగప్ప తెలిపారు.

సిద్ధేశ్వరస్వామిని దర్శించుకున్న పరిశీలకులు

అమరాపురం: మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వెలసిన సిద్ధేశ్వరస్వామిని మడకశిర నియోజకవర్గం ఎన్నికల ఖర్చుల పరిశీలకులు బి.వినాయక్ తదితర అధికారులు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కాల భైరవేశ్వరస్వామి, దొడ్డేశ్వరస్వామి ఆలయాలను సందర్శించి పూజలు చేశారు.

మేడేను జయప్రదం చేద్దాం

హిందూపురం టౌన్: మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకుని నిర్వహిస్తున్న మేడే వేడుకలను జయప్రదం చేయాలని తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షుడు రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం తూమకుంటలోని పరిశ్రమల్లో కార్మికులకు మేడే వేడుకలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నప్పయ్య, సంఘం నాయకులు బాబు, రోల్‌వెల్ సంఘం నాయకులు హరీష్‌రెడ్డి, సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు అండగా నిలవడం హర్షణీయం


నాయకులను కలిసి పుష్పగుచ్ఛమిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

హిందూపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా నిలిచింది. మరో ఐదేళ్లు కార్మికులకు అండగా ఉంటామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పడం సంతోషంగా ఉందని హిందూపురం ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మహమ్మద్ జబీవుల్లా, నూర్ బాషా, నాగరాజ్ పేర్కొన్నారు. శనివారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, హిందూపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రాజారెడ్డిని వారు మర్యాద పూర్వకంగా కలిశారు. మ్యానిఫెస్టోలో ప్రాధాన్యత ఇచ్చినందుకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.